ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.10.2024 సమయం 1 9.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశం, మలావి దేశాల మధ్య స్నేహపూర్వక , ద్వైపాక్షిక చారిత్రాత్మక సంబంధాలున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

2. మన దేశంపై కెనడా ప్రభుత్వం చేసిన ఆరోపణల న్ని నిరాధారమైనవని భారత్ స్పష్టం చేసింది.

3. రైళ్లలో ముందస్తు రిజర్వేషన్ల పరిమితి ప్రస్తుతం ఉన్న 120 రోజుల నుండి 60 రోజులకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

4. బెంగుళూరు M. చిన్నస్వామి స్టేడియంలో జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో రెండవ రోజు ఆటలో భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులకు కుప్పకూలింది.

**PRESIDENT MALAWI**

భారతదేశం, మలావి మధ్య స్నేహపూర్వక, ద్వైపాక్షిక సంబంధాలున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ సాయంత్రం మలావిలోని లిలాంగ్వేలో జరిగిన ఇండియా - మలావీ బిజినెస్ సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ, 1964లో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మలావితో దౌత్య సంబంధాలను ఏర్పరచుకున్న మొదటి దేశాల్లో భారతదేశం ఒకటి అని స్పష్టం చేశారు. భారతదేశం, మలావి దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు చారిత్రాత్మకమైనవని అన్నారు. భారతదేశం ప్రస్తుతం మలావికి నాల్గవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంద ని, మలావిలో అతిపెద్ద పెట్టుబడిదారులలో భారతదేశం కూడా ఒకట ని అన్నారు. అనేక రంగాలలో కలిసి సంబంధాలను పెంపొందించుకోవాలని రాష్ట్రపతి ఉద్ఘాటించారు. అంతకుముందు, ద్రౌపది ముర్ము మూడు ఆఫ్రికన్ దేశాలలో తన చివరి విడత పర్యటనకై మలావికి చేరుకున్నారు. మలావిలో భారత రాష్ట్రపతి పర్యటించడం ఇదే తొలిసారి. కాగా, రాష్ట్రపతికి ఆ దేశంలో ఘన స్వాగతం లభించింది.

**NSD**

**EVE. NDA CMs CONCLAVE**

నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ)కి చెందిన ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల సమావేశం ప్రస్తుతం చండీగఢ్‌లో ప్రధా నమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరుగుతోంది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. బీజేపీకి ప్రస్తుతం 13 మంది ముఖ్యమంత్రులు, 16 మంది ఉప ముఖ్యమంత్రులు ఉండగా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, బీహార్, సిక్కిం, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు బిజెపి మిత్రపక్షాలుగా ఉన్నాయి.

**NSD**

**<u>ABHIDHAMMA:</u>**

భాష, సాహిత్యం, కళ, ఆధ్యాత్మికత వంటి సాంస్కృతిక మూలస్థంభాలు దేశానికి ఒక గుర్తింపును తీసుకొస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసంతో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో అంతర్జాతీయ అభిధమ్మ దివస్ కార్యక్రమంలో నరేంద్రమోదీ ప్రసంగిస్తూ... బుద్ధ భగవానుడి బోధనల వల్ల భారతదేశం పరివర్తనాత్మక ప్రయాణాన్ని ప్రారంభించిందని, ఇది 2047లో ముగుస్తుందని అన్నారు.

**NSD**

**SPORTS BILL:**

2024 ముసాయిదా నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు దేశంలో పటిష్టమైన, పారదర్శకమైన క్రీడల నిర్వహణకు ఒక స్పష్టమైన రూపం ఇచ్చేందుకు దోహదపడుతుందని కేంద్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా అన్నారు. ఈరోజు కొత్త ఢిల్లీలో క్రీడా సంప్రదింపుల సమావేశానికి మంత్రి అధ్యక్షత వహిస్తూ... ఈ చట్టం ద్వారా అథ్లెట్-కేంద్రీకృత సమాఖ్యలకు అధికారం కల్పించడం, సురక్షిత క్రీడల విధానాన్ని ప్రవేశపెట్టడం, అప్పిలేట్ స్పోర్ట్స్ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని డాక్టర్ మాండవీయ తెలిపారు.

NSD

**BANGLADESH-PM**

బంగ్లాదేశ్‌లో, జులై-ఆగస్టు సామూహిక నిరసనల సందర్భంగా జరిగిన ప్రజాందోళన నేరాలకు సంబంధించి ఆ దేశంలో ముగ్గురు సభ్యుల ట్రిబ్యునల్ ఈరోజు బహిష్కృత ప్రధానమంత్రి షేక్ హసీనా, అవామీ లీగ్ అగ్రనేతలతో సహా 45 మందిపై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఎండీ గోలం మోర్తుజా మజుందార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసు విచారణ జరుపుతూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ ప్రధానమంత్రిని నవంబర్ 18లోగా అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచాలని ట్రిబ్యునల్ ఉత్తర్వులు జారీ చేసినట్లు బంగ్లాదేశ్ సాంగ్‌బాద్ సంస్థ తెలియజేసింది. అంతకుముందు అక్టోబర్ 14న, ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఆ దేశ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్‌ను పునరుద్ధరించి,

అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జులై-ఆగస్టులో జరిగిన సామూహిక ప్రజా నిరసనల సందర్భంగా ప్రజలపై నేరాలకు పాల్పడిన వారిపై విచారణను ప్రారంభించేందుకు ఒక ఛైర్మన్, ఇద్దరు సభ్యులతో కూడిన సంఘాన్ని నియమించింది.

**NSD**

**RESERVATION:**

రైళ్లలో ముందస్తు రిజర్వేషన్ల పరిమితి ప్రస్తుతం ఉన్న 120 రోజుల నుండి 60 రోజుల కు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది . ఈ కొత్త నిబంధన వచ్చే నెల నవంబర్ 1వ తేది నుంచి అమల్లోకి వస్తుందని రైల్వే మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, ఈనెల 31 వరకు చేసిన అన్ని బుకింగ్‌లు యధాస్థితిలో ఉంటాయి. విదేశీ పర్యాటకులకు 365 రోజుల పరిమితి విషయంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**EARLY- CM- మూసీ:**

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించే ప్రాజెక్టుగా మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును చేపట్టినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మూసీ పరివాహక ప్రాంతాలపై 30కి పైగా బృందాలు అధ్యయనం చేశాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును ఆయన వివరిస్తూ... మూసీ ప్రాజెక్టు గురించి దుష్ప్రచారాలను ఎవ్వరూ నమ్మవద్దని వి జ్ఞప్తి చేశారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారనీ , వారికి మెరుగైన జీవితం అందించాలని ప్రభుత్వం భావిస్తోందనీ చెప్పారు. విద్యావంతుల నుంచి నిరక్ష్యరాస్యుల వరకు అందరికీ హైదరాబాద్ ఉపాధి కల్పిస్తుందని చెబుతూ , మూసీ నదిలో పేదలు ఎదుర్కొంటున్న కష్టాలను అధికారులు గుర్తించారని చెప్పారు. విప్లవాత్మక

నిర్ణయాలను వ్యతిరేకించే వాళ్లు ఎప్పుడూ ఉంటారని , పేదలు ఎప్పుడూ దయనీయ స్థితిలో ఉండాలన్నదే కొందరి ఆలోచన అని విపక్షాలను ముఖ్యమంత్రి విమర్శించారు.

MSL

**JHARKHAND-ELECTION NOTIFICATION**

జార్ఖండ్ అసెంబ్లీ తొలి దశ ఎన్నికల కు రేపు నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ దశలో 43 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 25 నామినేషన్ పత్రాల దాఖలు చేయడానికి చివరి రోజు. కాగా, అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఈనెల 30. మొదటి దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 13న, రెండో దశ పోలింగ్ నవంబర్ 20న జరగనుంది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**NSD**

**BIHAR-HOOCH**

బీహార్‌లోని సివాన్ , సరన్ జిల్లాల్లో జరిగిన కల్తీ మద్యం మృతుల సంఖ్య 25కి చేరింది. ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి రత్నేష్ సదా ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ , సివాన్‌లో 20 మంది మరణించారని , కల్తీ మద్యం తాగి గత 24 గంటల్లో సరన్ జిల్లాలో ఐదుగురు మరణించారని చెప్పారు. మృతులంతా భగవాన్‌పూర్ హాత్ , మష్రఖ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల వాసులు. కాగా, ఈ ఘటనపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. 22 మంది అస్వస్థతకు గురయ్యారని , ముగ్గురు కంటిచూపు కోల్పోయారని , వారు వేర్వేరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి బంధువులకు ప్రొహిబిషన్ చట్టం ప్రకారం పరిహారం అందజేస్తామని మంత్రి తెలిపారు.

**NSD**

**DAY- CRICKET - IND NZ**

బెంగుళూరులోని M. చిన్నస్వామి స్టేడియంలో జరు గుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో రెండవ రోజు ఆట ముగిసే సమయానికి న్యూజీలాండ్ జట్టు 50 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి

180 పరుగులతో క్రీజ్ లో ఉంది. అంతకుముందు భారత్ తన తొలి ఇన్నింగ్స్ లో 46 పరుగులకు కుప్పకూలింది. దేశంలో టెస్ట్ క్రికెట్ లో ఇంత అత్యల్ప స్కోర్ చేయడం భారత్‌కు మూడో సారి. రిషబ్ పంత్ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచా రు. యశస్వి జైస్వాల్ 13 పరుగులు చేయగా, ఐదుగురు భారత బ్యాటర్లు పరుగులు చేయడంలో విఫలమయ్యారు.

**NSD**

**PRESIDENT MALAWI**

President Droupadi Murmu has said that India and Malawi share cordial and friendly bilateral relations. Addressing the India - Malawi Business Meet in Lilongwe, Malawi this evening, the President highlighted that India was one of the first countries to establish diplomatic relations with Malawi immediately after its Independence in 1964. She said the commercial relation between India and Malawi are historic. India is currently the fourth largest trading partner of Malawi and India is also one of the largest investors in Malawi. The President emphasized that India and Malawi can come together to find synergy in many areas.

Earlier, President Droupadi Murmu reached Malawi on the final leg of her week-long visit to three African Nations. This is the first ever visit by a President of India to Malawi. On arrival, the President was accorded a very warm ceremonial welcome. During the visit, the President will hold bilateral meetings with the country's top leadership and meet the Indian diaspora.

<><><>**PRESIDENT X HANDLE/EnC DESK/ 1749 HRS**

**EVE. NDA CMs CONCLAVE**

The conclave of Chief Ministers and Deputy Chief Ministers from the National Democratic Alliance (NDA) is currently underway in Chandigarh, chaired by Prime Minister Narendra Modi. BJP President JP Nadda, Defence Minister Rajnath Singh, and Home Minister Amit Shah are also attending the meeting. The BJP currently has 13 Chief Ministers and 16 Deputy Chief Ministers, while the Chief Ministers of Maharashtra, Andhra Pradesh, Bihar, Sikkim, Nagaland, and Meghalaya are from its allies.

**ASHWANI-TELEPHONE/CB/Anand/1638 HRS**

**BIHAR-HOOCH**

In Bihar, the death toll has climbed to 25 in a hooch tragedy in the

Siwan and Saran districts. Talking to Akashvani News, Prohibition and Excise Minister Ratnesh Sada said that 20 people succumbed to death in Siwan, whereas five people died in Saran district in the last 24 hours after consuming suspected spurious liquor. All the deceased were residents of different villages in the Bhagwanpur Haat and Mashrakh police station areas. A Special Investigation Team has been constituted to investigate the incident. The Minister said that 22 people fell ill, and three have lost their vision, they are undergoing treatment at different hospitals. The Minister said that the relatives of those who lost their lives will receive compensation according to Prohibition Law. Police teams have reached the affected areas, and they are investigating the matter. A team from the Prohibition and Excise Department is also visiting the villages from where the local residents have consumed the suspected spurious liquor.

**DHARMENDRA, PATNA, MAIL, 1703 HRS**

**JHARKHAND-ELECTION NOTIFICATION**

Notification for the first phase of Jharkhand Assembly Elections will be issued tomorrow. During this phase, elections will be held in 43 assembly constituencies. 25th October is the last day of filing of nomination papers. Scrutiny of nominations will be on 28th October. Last day for the withdrawal of candidature is 30th of this month. Polling for the first phase of polls will be on 13th November while second phase polling will take place on 20th November. Counting of votes will be undertaken on 23rd November.

**<><>K K Lal, Jharkhand, Mail,1830 Hrs**

**BANGLADESH-PM**

In Bangladesh, a three-member tribunal on Thursday issued an arrest warrant against ousted prime minister Sheikh Hasina and 45 others, including top Awami League leaders, in connection with alleged crimes against humanity committed during the July-August mass protests. The tribunal led by Md Golam Mortuza Majumdar passed the order, allowing a plea of the prosecution. The chief prosecutor of the tribunal Advocate Mohammad Tajul Islam revealed the information on Thursday that the tribunal passed the order, asking to arrest and subsequently produce her before the court by November 18, reports Bangladesh Sangbad Sangstha (BSS). Earlier on October 14, the interim government led by Prof

Muhammad Yunus reconstituted the International Crimes Tribunal by appointing its chairman and two members to start the trials of people who committed alleged crimes against humanity during the July-August mass protests against then government.

**<><>Navalsang Parmar, Dhaka, Mail, 1730 Hrs**

**PKM DP-II 17.10.2024**

**DAY- CRICKET - IND NZ**

In Cricket, New Zealand were ____________ for __________ against India on the second day of the first Test match at the M. Chinnaswamy Stadium in Bengaluru, when reports last came in.

Earlier, India were bundled out for a paltry 46 runs in their first innings. This is the third lowest Test score for India and also their lowest total in a home Test. Rishabh Pant was the top scorer for India with 20 runs. Yashasvi Jaiswal made 13, while five Indian batters failed to score. For New Zealand, Matt Henry claimed five wickets, while William O'Rourke bagged four. Tim Southee took the remaining one wicket.

**<><><> VISHNU/NET/1354 HRS**